ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 19.01.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్ ' కార్యక్రమం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

2. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఆంధ్ర ప్రదేశ్ లో పర్యటిస్తున్నారు. పలు కార్యక్రమాలకు ఈ రోజు ప్రారంభోత్సవాలూ , శంకుస్థాపనలూ చేస్తారు. హైదరాబాద్ లోని జాతీయ పోలీసు అకాడమీ లో కొత్త Integrated Indoor Shooting Range నిర్మాణానికి హోమ్ మంత్రి ఈరోజు శంకుస్థాపన చేస్తారు.

3. అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రేపు ప్రమాణ స్వీకారం చేస్తారు.

4. న్యూ ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఖో ఖో ప్రపంచ కప్ 2025లో భారత పురుషులు, మహిళల జట్లు ఫైనల్స్ కు చేరుకున్నాయి.

**MAN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్ ' కార్యక్రమం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 118వ సంచిక. కాగా , ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, ఐ అండ్ బి మంత్రిత్వశాఖ YouTube ఛానెల్‌లలో కూడాప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే ప్రాంతీయ భాషల్లో ఈకార్యక్రమం అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని

అన్ని ఆకాశవాణి  కేంద్రాలు తెలుగు అనువాదాన్ని  ఈరోజు  రాత్రి  8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

**ఆంధ్ర ప్రదేశ్**

కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఆంధ్ర ప్రదేశ్ లో పర్యటిస్తున్నారు. పలు కార్యక్రమాలకు ఈ రోజు ప్రారంభోత్సవాలూ , శంకుస్థాపనలూ చేస్తారు.  కృష్ణా జిల్లాలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సదరన్ క్యాంపస్ ని అమిత్ షా ప్రారంభిస్తారు. విజయవాడలోని ఎన్‌డిఆర్‌ఎఫ్ లోని 10వ బెటాలియన్‌లో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం  20వ ఆవిర్భావ దినోత్సవంలో కూడా మంత్రి  పాల్గొంటారు.

MSL

**Add- AP అమిత్ షా:**

అనంతరం,  హైదరాబాద్ లోని జాతీయ పోలీసు అకాడమీ లో కొత్త Integrated Indoor Shooting Range నిర్మాణానికి కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఈరోజు శంకుస్థాపన చేస్తారు. అత్యాధునిక సదుపాయాలు , సాంకేతిక పరిజ్ఞానంతో ఈ షూటింగ్ రేంజ్ ను 27 కోట్ల రూపాయలతో చేపట్టారు. 50 మీటర్ల పొడవు , 10 లైన్లతో,  ఆల్ వెదర్, పూర్తి ఆటోమేటిక్ ఫీచర్లతో ఉండే ఈ షూటింగ్ రేంజ్ లో 10 మంది IPS ప్రొబేషన్ ఆఫీసర్లకు ఒకే సారి శిక్షణ ఇచ్చే సదుపాయం ఉంటుంది.

--------MSL

**ASHWINI VAISHNAW**

భారతదేశం బుల్లెట్ రైలును కేవలం రవాణా వ్యవస్థగా మాత్రమే కాకుండా , ఆర్థిక ఏకీకరణకు ఇంజిన్‌గా పరిగణించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. మహారాష్ట్రలోని థానే లో ఈ ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షించిన తరువాత , మాట్లాడుతూ మంత్రి... ముంబయి, థానే,

సూరత్, అహ్మదాబాద్ వంటి నగరాలు ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ఆర్థిక కార్యకలాపాలలో గణనీయమైన వృద్ధిని సాధిస్తాయని, ఈ ప్రాజెక్టు అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయడానికి, వ్యాపార అవకాశాలను పెంచ డానికి తోడ్పడుతుందని అన్నారు. మహారాష్ట్రలోని థానే సమీపంలో 21 కిలో మీటర్ల భూగర్భ , సముద్రగర్భంలో కొనసాగుతున్న సొరంగం నిర్మాణాన్ని సమీక్షించిన సందర్భంగా, గణనీయమైన పురోగతి సాధించినట్లు మంత్రి చెప్పారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు మార్గంలో భాగమైన ఈ సొరంగం మహారాష్ట్రలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, శిల్పాటా మధ్య నడుస్తుంది. 21 కి.మీ ఈ సొరంగంలో, 16 కి.మీటర్లు TBM ఉపయోగించి పూర్తి చేయగా, మిగిలిన 5 కి.మీటర్లను కొత్త ఆస్ట్రియన్ టన్నెలింగ్ విధానం - NATM ద్వారా నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ లో థానే క్రీక్ కింద 7 కి.మీ సముద్ర గర్భ సొరంగ నిర్మాణం కూడా ఉంది.

NEWS POOL

**AMIT SHAH**

జమ్మూలోని రాజౌరి జిల్లాలో మరణాలకు కారణాన్ని తెలుసుకోవడానికి ఒక అంతర్ మంత్రిత్వ శాఖ బృందాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశించారు. గత ఆరు వారాల్లో జరిగిన 3 సంఘటనల్లో మరణాలకు గల కారణాలను తెలుసుకోవడానికి హోం మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని బృందం ఈరోజు బాధిత గ్రామాన్ని సందర్శించనుంది. ఈ బృందంలో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ , వ్యవసాయ మంత్రిత్వ శాఖ , రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ , జలవనరుల మంత్రిత్వ శాఖ నిపుణులు పాల్గొంటారు. పశుపోషణ , ఆహార భద్రత , ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ల నిపుణులు కూడా సహకరిస్తారు. స్థానిక పరిపాలన విభాగం సహకారంతో, బృందం తక్షణ సహాయాన్ని అందించడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి కృషి చేస్తుంది.

NEWS POOL

**MUMBAI-TRANSPORT**

ముంబైలో ఒకే టికెట్ పై     మెట్రో, మోనో రైల్  ,  బబర్బన్ రైల్ ,ఎంఎస్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రకటించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన ఈ అప్లికేషన్ ద్వారా ప్రయాణికులు తమ మార్గాన్ని ఎంచుకొని , సురక్షితంగా గమ్యం చేరగలుగుతారని  ఆయన వివరించారు.  రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తో చర్చల అనంతరం ముఖ్యమంత్రి ఫడ్నవీస్ మీడియాతో మాట్లాడుతూ,  ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానం  సమీప రైల్వే  స్టేషన్ ,  ప్రజా రవాణా వ్యవస్థ సమాచారాన్ని  అందిస్తుందని చెప్పారు.  ఈ  నూతన రవాణా సదపాయం  ముంబై మహానగరంలో లక్షలాది మంది ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని ఫడ్నవీస్ విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**
**TRUMP:**

గడ్డకట్టే చలిలోనూ అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసేందుకు వాషింగ్టన్‌లో ఏర్పాట్లు  చురుగ్గా  జరుగుతున్నాయి. 78 ఏళ్ల ట్రంప్    అమెరికాకు  47వ అధ్యక్షుడిగా  రేపు ప్రమా ణ స్వీకారం  చే స్తారు.  ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ నుంచి ఆయన అధ్యక్ష బాధ్యతలను స్వీకరి  స్తారు. చలి కారణంగా బహిరంగ ప్రదేశంలో కాకుండా క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్ ఆవరణలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగు  తుంది. దీంతో ఈ ప్రాంతాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నగరంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారానికే దేశం నలుమూలల నుంచి వేల మంది రిపబ్లికన్ పార్టీ అభిమానులు వాషింగ్టన్ చేరుకున్నారు. అయితే ఇండోర్ ఆవరణలో ప్రమాణం కారణంగా గతంలో మాదిరిగా  వేలా ది మంది ప్రత్యక్షంగా ప్రమాణ స్వీకారానికి హాజరుకాలేరు. అత్యంత ప్రముఖులు మాత్రం హాజరవుతారు.

**NSD**
**KHO KHO WORLD CUP 2025**

న్యూ ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఖో ఖో ప్రపంచ కప్ 2025లో భారత పురుషుల ఖో ఖో జట్టు - దక్షిణాఫ్రికాపై 62- 42 తేడాతో విజయం సాధించి ఫైనల్స్ కు చేరుకుంది. ప్రియాంక ఇంగ్లే నేతృత్వంలోని మహిళల జట్టు ఇదే వేదికపై 66-16తో దక్షిణాఫ్రికాను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్లో భారత మహిళల జట్టు ఈరోజు నేపాల్‌తో తలపడుతుంది. భారత మహిళల జట్టు కోచ్ సుమిత్ భాటియా మాట్లాడుతూ ... దక్షిణాఫ్రికా జట్టు గట్టి పోటీ ఇచ్చిందని అన్నారు. చివరి మ్యాచ్‌కి భారత జట్టు పూర్తి సన్నద్ధంగా ఉందని చెప్పారు.

NEWS POOL

## BCCI- ICC SQUAD

రాబోయే ఛాంఫియన్స్ ట్రోఫీ 2025 వన్డే సిరీస్ కు గాను 15 మంది సభ్యులు గల జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఈ జట్టులో కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ ఉన్నారు. ఫిబ్రవరి 6, 9, 12వ తేదీలలో ఇంగ్లాండ్ తో జరిగే మూడు వన్డేల సిరీస్ ను ఈ జట్టుతో ఆడనుంది. అలాగే ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ ఏ లో భారత్ ఉంది. మొట్ట మొదట ఫిబ్రవరి 20న భారత్, బంగ్లాదేశ్ తో ఆడుతుంది. తర్వాత ఫిబ్రవరి 23న పాకిస్తాన్ తో తలపడుతుంది. మార్చి 2న న్యూజిలాండ్ తో ఆడుతుంది. భారత్ అన్ని మ్యాచ్ లను దుబాయ్ లోనే ఆడనుంది.

**NSD**

## MANN KI BAAT:

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani tomorrow. It will be the 118th episode of the monthly radio programme. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. The Telugu version of Mann Ki Baat will be rebroadcast in two Telugu States across all stations at 8 PM.

## ASHWINI VAISHNAW

Union Railway Minister Ashwini Vaishnaw said that the India’s Bullet Train should be viewed not just as a transportation initiative, but as an engine for economic integration. After reviewing the progress of this project at Thane in Maharashtra, he shared positive updates on the progress of the project, noting that the work is advancing well. The Minister pointed out that cities like Mumbai, Thane, Surat, and Ahmedabad are set to see a significant boost in economic activity once the project is completed, as it will strengthen connections and increase business opportunities. During a review of the ongoing construction of a 21 km underground and undersea tunnel near Thane in Maharashtra, the minister confirmed that significant progress has been made. The tunnel, part of the Mumbai-Ahmedabad bullet train route, will run between Bandra-Kurla Complex and Shilphata in Maharashtra. Out of the 21 km of tunneling, 16 km has been completed using Tunnel Boring Machines – TBM, with the remaining 5 km being constructed via the New Austrian Tunneling Method – NATM. The project also includes the construction of a 7 km undersea tunnel under Thane Creek.

**ANDHRA PRADESH**

Union Minister of Home Affairs Amit Shah will inaugurate the National Institute of Disaster Management (Southern Campus) in Krishna District, Andhra Pradesh later today. He will also participate in the 20th Raising Day of National Disaster Response Force at 10th Battalion, NDRF in Vijayawada.

**AMIT SHAH**

Union Home Minister and Minister of Cooperation Amit Shah has ordered the constitution of an Inter-Ministerial Team to ascertain the cause of deaths in Jammu’s Rajouri district. The team led by the Ministry of Home Affairs will visit the affected village tomorrow to ascertain the causes of deaths in 3 incidents in the past six weeks. The team will consist of experts from the Ministry of Health and Family Welfare, Ministry of Agriculture, Ministry of Chemicals and Fertilizers and Ministry of Water Resources. It will also be assisted by experts from animal husbandry, food safety and forensic science labs. In collaboration with the local administration, the team would work on providing immediate relief as well as taking precautionary measures to prevent such incidents in future.

**PARAS :: LAXMI DP-I 18.01.2025**

**MUMBAI-TRANSPORT**

Maharashtra Chief Minister Devendra Fadnavis has announced the development of a single platform for transport in Mumbai. Speaking to the media after a meeting with Railway Minister Ashwini Vaishnaw in Mumbai today, Mr. Fadnavis explained that this platform will allow people to plan their journey using a single ticket across metro, monorail, BEST buses, MSRTC buses, and suburban railways. Commuters will be able to plan their route through an application, where Artificial Intelligence will provide information on the nearest station and available public transport options. Mr. Fadnavis expressed confidence that this new platform will facilitate seamless travel for lakhs of commuters in Mumbai.

**<>C PRARTHNA/ANKITA APTE/MUMBAI/MAIL/1350 hrs.**

**KHO KHO WORLD CUP 2025**

In the Kho Kho World Cup 2025, India Men's team reached the finals of the Kho Kho World Cup 2025 after securing a win against South Africa by 62-42 at the Indira Gandhi Indoor Stadium, New Delhi. Earlier, the women's team led by Priyanka Ingle advanced to the final after defeating South Africa 66-16 this evening at the same venue. In the final, the Indian women's side will face Nepal tomorrow. In a press conference, India's women's team coach, Sumit Bhatia, stated that the South African team played a rough and tough game, but they were unable to overcome India's superior strategy and execution. He added that the Indian team is well-prepared and confident for the final match.

**KGS EP-II 18-01-2025**

**BCCI- ICC SQUAD**

The BCCI announced the 15-man squad for the upcoming ICC Champions Trophy 2025 and the ODI series against England. Kuldeep Yadav, Jasprit Bumrah and Mohammed Shami have been named in India's squad. India will play three bilateral ODIs against England on February 6, 9, and 12 before the team flies to Dubai for the Champions Trophy, which begins on February 19. India are in Group A in the Champions Trophy and begin their campaign against Bangladesh on February 20, after which they play Pakistan on February 23 and New Zealand on March 2. India will play all their matches in Dubai.

**<><><>NET/GK/1717 HRS**